సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 02 | సంచిక : 143 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | ఆదివారం, 12 అక్టోబర్ 2025 | పేజీలు : 4



## ఆ పథకాలతో లాభం లేదు

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

3 లో

Sunday special

# పరీక్ష ఏదైనా.. విజయం తనదే..



- గ్రూప్-2 ఫలితాల్లో 316 ర్యాంక్ శ్యామ్ కుమార్
- ఇప్పటికే ఐదు ఉద్యోగాలు ఆయన సొంతం
- నెక్స్ట్ గ్రూప్–1 సాధించడమే లక్ష్యమట..!

చిన్ననాటి నుంచి చదువంటే మక్కువ ఎక్కువ. టెన్త్ 9.8 జీపీఏ.. ఇంటర్లో 973 మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరిచి పునాదిని పటిష్టం చేసుకున్నాడు. డిగ్రీ చదువుతుండగానే రైల్వే పరీక్ష రాసి ఉద్యోగం సాధించాడు. అప్పుడు ఆయన వయస్సు 20 ఏళ్లు మాత్రమే.. అప్పటితో మొదలైన ఆయన విజయ పరంపరం కొనసాగుతూ గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, కానిస్టేబుల్ ఇలా అన్ని ఉద్యోగాలు సాధించి.. పరీక్ష ఏదైనా విజయం వరించాల్సిందేనని నిరూపిస్తున్నారు ఈ సరస్వతీ పుత్రుడు శ్యామ్ కుమార్ గౌడ్. - మన చౌరాస్తా, ఉప్పలంచి నరేందర్

2



## ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయాలి

3


- మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య
- ఘనంగా జనగామ జిల్లా ఆవిర్భావ సంబురాలు

## 14న రాష్ట్ర బంద్

- విజయవంతం చేయాలని కృష్ణయ్య పిలుపు



3 లో



## జనగామ డీసీసీ అధ్యక్షుడి ఎన్నికకు అడుగులు!

- శ్రేణుల అభిప్రాయాలు తెలుసుకుంటున్న అబ్జర్వర్లు
- పోటాపోటీగా దరఖాస్తులు అందజేస్తున్న నేతలు

3

wanted

విలేకరులు కావలెను

మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 | 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా


The Complete News way

# పరీక్ష ఏదైనా.. విజయం తనదే..



- గ్రూప్-2 ఫలితాల్లో శ్యామ్ కుమార్‌కు 316 ర్యాంక్
- ఇప్పటికే ఐదు ఉద్యోగాలు ఆయన సొంతం
- నెక్ట్స్ గ్రూప్-1 సాధించడమే లక్ష్యమట..!

**చిన్ననాటి నుంచి చదువంటే మక్కువ ఎక్కువ. టెన్త్ 9.8 జీపీఏ.. ఇంటర్లో 973 మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరిచి పునాదిని పటిష్టం చేసుకున్నాడు. డిగ్రీ చదువుతుండగానే రైల్వే పరీక్ష రాసి ఉద్యోగం సాధించాడు. అప్పుడు ఆయన వయస్సు 20 ఏళ్లు మాత్రమే.. అప్పటితో మొదలైన ఆయన విజయ పరంపరం కొనసాగుతూ గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, కానిస్టేబుల్ ఇలా అన్ని ఉద్యోగాలు సాధించి.. పరీక్ష ఏదైనా విజయం వరించాల్సిందేనని నిరూపిస్తున్నారు ఈ సరస్వతీ పుత్రుడు శ్యామ్ కుమార్ గౌడ్..**



జనగామ జిల్లా పాలకుర్తి మండలం చెన్నూరి గ్రామానికి చెందిన నారగాని రాములు-యాకలక్ష్మి దంపతుల కుమారుడు శ్యామ్ కుమార్ గౌడ్. తల్లిదండ్రులు దిగువ మధ్య తరగతి కుటుంబం వారు కావడంతో కొంత ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా పిల్లల్ని బాగా చదివించారు. తల్లిదండ్రుల కలల్ని నిజం చేయాలనే సంకల్పంతో మొదటి నుంచి పట్టుదలతో చదువుతూ వస్తున్నారు శ్యామ్. సరస్వతీ కటాక్షం, పట్టుదల, కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపిస్తున్నారు..

## గ్రూప్స్ ఫలితాల్లో విజయం..

శ్యామ్ కుమార్ గౌడ్ 2018లో డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్న సమయంలో రైల్వే గ్రూప్-డీ పరీక్షకు సిద్ధమయ్యాడు. డిగ్రీ పూర్తవగానే గ్రూప్-డీ ఫలితాలు రావడతో 20 ఏళ్లకే ప్రభుత్వం ఉద్యోగం సాధించిన యువకుడికి గుర్తింపు పొందాడు. చదువుపై తనకున్న మక్కువతో ఉద్యోగం చేస్తూనే ప్రభుత్వ ఉద్యోగాలైన గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షలకు సిద్ధమవుతూనే ఉన్నారు. వచ్చిన అవకాశాలను వదులుకోకూడదనే ఉద్దేశంతో కానిస్టేబుల్, గ్రూప్4, గ్రూప్-3, గ్రూప్-2 పరీక్షలకు హాజరై అన్నింట్లోనూ విజయం సాధించి ఔరా! అనిపించారు. దిగువ మధ్య తరగతి కుటుంబానికి చెందిన శ్యామ్ కుమార్ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడినా, కుమారుడి చదువుకు కావాల్సిన అన్ని సహాయ సహకారాలు అందించింది. ఇటీవల గ్రూప్-2 ఫలితాల్లో 316వ ర్యాంకు సాధించి మండల పంచాయతీ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు.

- ఉప్పలంచి నరేందర్, మన చౌరాస్తా

## నన్ను ప్రోహించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు

*నా ఈ ప్రస్తుత స్థాయికి చేరుకోవడానికి సహకరించిన, నన్ను ప్రోత్సహించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు. నేను పడుతున్న కష్టం చూసి, నా వెన్నుతట్టి నడిపించిన నా కుటుంబ సభ్యులు, స్నేహితులకు ప్రత్యేక ధన్యవాదాలు. భవిష్యత్లో గ్రూప్-–1 సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతా. నిరంతర శ్రమ, ప్రణాళికతో చదివితే ఎంత పెద్ద ఉద్యోగమైనా సాధించవచ్చు. యువత చిన్నతనం నుంచే ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకుని, దాన్ని సాధించేందుకు ముందుకు సాగాలి.*

*- నారగాని శ్యామ్ కుమార్ గౌడ్*



Sunday special

# ఎఫ్ఆర్ఎస్ విధానంతో అంగన్‌వాడీలకు ఇబ్బందులు

- సీఐటీయూ నాయకురాలు అంజుమ్



**బచ్చనపేట, మన చౌరాస్తా :** అంగన్‌వాడీ టీచర్లను అర్థం చేసుకునే వారు ఎవరూ లేరని సీఐటీయూ నాయకురాలు అంజుం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎఫ్ఆర్ఎస్ విధానం వల్ల పలు సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. జీవనోపాధి కోసం పక్క గ్రామాల్లో నివసిస్తున్న లబ్ధిదారులు, తమకు పౌష్టికాహారం సొంత గ్రామంలోని అంగన్వాడీ సెంటర్‌లోనే కావాలని పట్టుబడుతున్నారు. అయితే, విధి ప్రకారం అలా ఇవ్వడం సాధ్యం కాదని అంగన్వాడీ టీచర్లు చెప్పడంతో, లబ్ధిదారులు వారి మీద ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది లబ్ధిదారులు మాకు ఉన్న హోదాలు తెలుసా? సస్పెండ్ చేయిస్తాం.. అంటూ టీచర్లను బెదిరిస్తున్నారని ఆమె తెలిపారు. లబ్ధిదారులకు పరిస్థితి అర్థమయ్యేలా చెప్పే ప్రయత్నం చేసినా 'మాతోనే మాట్లాడాలి, మేమే చెప్పేది వినాలి' అంటూ గొడవలకు దిగుతున్నారని అంజుమ్ పేర్కొన్నారు. ఇక అధికారులు కూడా పనులు త్వరగా పూర్తి చేయాలని ఒత్తిడి తెస్తుండటంతో టీచర్లు రెండు వైపులా ఇబ్బందులు పడుతున్నారని ఆమె చెప్పారు. ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న అనేక యాప్‌లు, కొత్త విధానాలు అంగన్వాడీ టీచర్లపై ఒత్తిడి పెంచుతున్నాయని, దీంతో వారు ఆందోళనకు గురై అనారోగ్యాల పాలవుతున్నారని తెలిపారు. ఇప్పటికే అనేక అంగన్వాడీ సెంటర్లు ఖాళీలతో ఉన్నప్పటికీ, ప్రస్తుత టీచర్లు తమ కుటుంబ సభ్యుల సహాయంతో కేంద్రాలను నడిపిస్తూ, ప్రభుత్వ పథకాలను అమలు పరుస్తున్నారని చెప్పారు. ఎఫ్.ఆర్.ఎస్ లేకుండా పౌష్టికాహారం ఇవ్వడం సాధ్యం కాదని వారు చెప్పినప్పుడు కూడా, లబ్ధిదారులు వారిపై బెదిరింపులు, భయాందోళనలు కలిగిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.అంగన్వాడీ టీచర్ల బాధలను ప్రభుత్వం అర్థం చేసుకుని, ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని పునఃపరిశీలించాలని అంజుమ్ కోరారు.



# సుప్రీం కోర్ట్ న్యాయమూర్తిపై దాడి ప్రజా స్వామ్యానికే గొడ్డలి పెట్టు

- ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలి
- చేర్యాల అఖిలపక్షం నాయకుల డిమాండ్

**చేర్యాల, మన చౌరాస్తా :** సుప్రీం కోర్టులో కేసు విచారణ సమయంలో అత్యంత దారుణంగా కిరాతకంగా న్యాయమూర్తి పై జరిపిన దాడి రాజ్యాంగాన్ని అవమానపరిచినట్టే అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావోలు తీవ్రంగా ఖండించారు. శనివారం చేర్యాల మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఎమ్మార్పీఎస్ డివిజన్ ఇంచార్జి సనవాల ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. న్యాయమూర్తులకు రోజురోజుకు రక్షణ లేకుండా పోతుందని, భారత రాజ్యాంగానికి, న్యాయ వ్యవస్థకు భంగం కలిగించే ఇటు వంటి దుశ్చర్యలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని, ఎంతటి వారైనా ఉపేక్షించకుండా తీవ్రంగా కఠిన చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష నాయకులు కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అఖిలపక్షం నాయకులు గూడెపు సుదర్శన్, ఆత్మకూరి హరికృష్ణ, ఐలయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ డీసీసీ అధ్యక్షుడి ఎన్నికకు అడుగులు!

- శ్రేణుల అభిప్రాయాలు తెలుసుకుంటున్న అబ్జర్వర్లు
- పోటాపోటీగా దరఖాస్తులు అందజేస్తున్న నేతలు

**జనగామ, మన చౌరాస్తా :**

టీపీసీసీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా శాఖ అధ్యక్షుడి ఎన్నిక కోసం అధిష్టానం శనివారం కసరత్తును ప్రారంభించింది. అందులో భాగంగా డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏఐసీసీ అబ్జర్వర్ దేబాసిస్ పట్నాయక్, టీపీసీసీ అబ్జర్వర్లు ఎమ్మెల్యే శంకరయ్య, ఎం.డి.అవేజ్, శ్రీకాంత్ యాదవ్, జువ్వాడి ఇంద్ర పాల్గొని దరఖాస్తు ఫారంను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అబ్జర్వర్లు మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన నాయకత్వాన్ని ప్రజల ద్వారానే ఎంపిక చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ స్ఫూర్తితో ఏఐసీసీ అబ్జర్వర్లు తెలంగాణలోని ప్రతి జిల్లాలో నాయకులతో నేరుగా మాట్లాడి అభిప్రాయాలను సేకరిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్ష పదవికి ఆసక్తి గల ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రతి నాయకుడితో తాము వ్యక్తిగతంగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకుంటామని తెలిపారు. సేకరించిన సమాచారాన్ని టీపీసీసీ, ఏఐసీసీకి నివేదిస్తామన్నారు. ప్రస్తుత జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కూడా అధికారికంగా తన దరఖాస్తును ఏఐసీసీ, టీపీసీసీ అబ్జర్వర్లకు సమర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.




### దరఖాస్తు అందజేసిన నాగపురి

జనగామ జిల్లా డీసీసీ అధ్యక్ష పదవి కోసం మాజీ ఎమ్మెల్యే నాగపురి రాజలింగం కుమారుడు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ దరఖాస్తు అందజేశారు. శనివారం జనగామకు వచ్చిన ఏఐసీసీ అబ్జర్వర్లు దేబాసిస్ పట్నాయక్, పీసీసీ అబ్జర్వర్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, శ్రీకాంత్ యాదవ్, ఎం.డి ఆవేజ్ను కిరణ్కుమార్ స్థానిక ఆర్అండ్బీ గెస్ట్ హౌస్‌లో కలిసి తన దరఖాస్తు అందజేశారు. ఇందిలా ఉంటే పట్టణానికి చెందిన పలువురు సీనియర్ లీడర్లు కూడా అధ్యక్ష పదవి కోసం అబ్జర్వర్లకు దరఖాస్తు చేసుకున్నట్టు తెలుస్తోంది.





# విద్యార్థి కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తాం

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి

**హుస్నాబాద్, మన చౌరాస్తా :** హుస్నాబాద్ మండలం జిల్లెల్లగడ్డ లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి ఆకస్మిక తనఖీ చేశారు. ఈనెల 7న అనుమానాస్పద స్థితిలో విద్యార్థి వివేక్ మృతి చెందిన స్థలాన్ని పరిశీలించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ను ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థి మృతి పై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని, పోలీసుల విచారణలో మృతికి గల కారణాలు బయటపడతాయన్నారు. విద్యార్థి మృతి పై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారన్నారు. మృతి పై సమగ్ర విచారణ జరపాలని అధికారులను ఆదేశించారన్నారు. విద్యార్థి కుటుంబానికి ఏ విధంగా న్యాయం చేయాలో ఆలోచన చేస్తున్నామన్నారు. అదేవిధంగా హాస్టల్ కు అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేయిస్తున్నరన్నారు. ఆయన వెంట వెన్నె రాజు, అరే కిషోర్ రమేష్ నాయక్, మహేందర్,రాజు ఉన్నారు.

# 14న రాష్ట్ర బంద్

### విజయవంతం చేయాలని కృష్ణయ్య పిలుపు

**హైదరాబాద్, మన చౌరాస్తా :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం బీసీ రిజర్వేషన్లు ప్రభుత్వం ఇచ్చిన జీవో 9పై హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో ఈ నెల 14న రాష్ట్ర వ్యాప్త బంద్‌కు పిలుపునిస్తున్నట్లు బీసీ సంఘాల నాయకుడు ఆర్ కృష్ణయ్య ప్రకటించారు. అన్ని బీసీ సంఘాల మద్దతుతో బంద్ నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. అందరూ కలిసి బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. రాజకీయ పార్టీలు, కుల సంఘాలు బంద్‌కు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బంద్‌కు బీజేపీ మద్దతు ఇవ్వాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కోరడం జరిగిందని తెలిపారు. దీనిపై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కిషన్ రెడ్డి చెప్పారని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చాక కోర్టులు జోక్యం చేసుకోవడం ఏంటని ప్రశ్నించారు. బీసీ సంఘాలు ఇప్పటికే పెద్ద ఎత్తున రౌండ్ టేబుల్ సమావేశం, నిరసనలు, ధర్నాలు చేస్తున్నారని ఎంపీ ఆర్.కృష్ణయ్య వెల్లడించారు.





# కలెక్టర్‌ను కలిసిన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్

**వరంగల్, మన చౌరాస్తా :** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్- 1లో డిప్యూటీ కలెక్టర్ గా ఎంపికైన శృతి హర్షిత శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారదను కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకం గా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. శృతి హర్షిత వరంగల్ జిల్లాలో డిప్యూటీ కలెక్టర్‌గా శిక్షణ పొందనున్నారు.

# ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయాలి

- **మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య**
- **ఘనంగా జనగామ జిల్లా ఆవిర్భావ సంబురాలు**

జనగామ, మన మన చౌరాస్తా : జనగామ జిల్లా కోసం పోరాటం చేసిన ఉద్యమకారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య ప్రభుత్వాన్ని కోరారు. జనగామ జిల్లా కేంద్రంలో సోషల్ వాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం జనగామ జిల్లా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. స్థానిక ఎన్ఎం ఆర్ గార్డెన్‌లో మంగళంపల్లి రాజు అధ్యక్షతన జరిగిన ఈ సంబురాలకు ముఖ్య అతిథిగా మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పసునూరి రవీందర్ ముఖ్య అతిథులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తాటికొండ రాజయ్య మాట్లాడుతూ జనగామ జిల్లా కోసం ఘనపూర్ ప్రజలు గొప్ప పోరాటం చేశారని, 5 మండలాలు జనగామ జిల్లాలో కలిపామని ఎప్పటికీ జనగామ జిల్లా కేంద్రం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యమకారులపై కేసులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉద్యమకారులు డాక్టర్ రాజమౌళి, మేడ శ్రీనివాస్, ధర్మపురి శ్రీనివాస్, రెడ్డి రత్నాకర్ రెడ్డి, జి.కృష్ణ, పెట్లోజు సోమేశ్వర్, పిట్టల సురేష్, మాజిద్, ఆలేటి సిద్ధిరములు పాల్గొని మిగతా ఉద్యమకారులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా సన్మానం చేశారు.








# కేంద్ర పథకాలతో ఉపయోగం లేదు

## జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా వర్చువల్ విధానంలో ప్రారంభమైన 'ప్రధానమంత్రి ధన్ దాన్య కృషి యోజన' పథకం ప్రారంభోత్సవాన్ని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వీక్షించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఈ రెండు పథకాల ద్వారా రైతులకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. కొత్తగా ఏ పథకం తీసుకురాకుండా, ఇప్పటికే ఉన్న పథకాల నిధులను కలిపి చూపిస్తున్నారని విమర్శించారు. 'ఈ పథకానికి 24 వేల కోట్ల రూపాయల కేటాయింపు ఉందని చెబుతున్నారు కానీ, అది కొత్త కేటాయింపు కాదు. ఉన్న పథకాల నుంచి నిధులు కలిపి చూపిస్తున్నారు' అని తెలిపారు. అలాగే, పీఎం కిసాన్ యోజన పేరుతో ఇప్పటివరకు 3 లక్షల కోట్ల రూపాయలు ఇచ్చామని కేంద్రం చెబుతున్నా.. వాస్తవంగా రైతుల జీవితాల్లో మార్పు రాలేదన్నారు. 'ఒక్క తెలంగాణ మాత్రమే దేశంలోనే కాదు, ప్రపంచంలోనే రైతుల కోసం ప్రత్యేకంగా 'రైతు బంధు' పథకం ప్రారంభించిందన్నారు. 72 లక్షల మంది రైతులకు రూ.72 వేల కోట్లను నేరుగా ఖాతాల్లో జమ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌ది అని గుర్తుచేశారు. రైతుల సంక్షేమం అంటే మాటల్లో కాదు, చేతల్లో చూపించిన నాయకుడు కేసీఆర్ అని ఎమ్మెల్యే కొనియాడారు.

## పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి

### డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు

**వరంగల్, మన చౌరాస్తా :** ఎంజీఎంపిపి యూనిట్‌ను డీఎంహెచ్ఓ డాక్టర్ బి.సాంబశివరావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్.బి. సాంబశివ రావు మాట్లాడుతూ.. అప్పుడే పుట్టిన శిశువు నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఎంజీఎం హాస్పిటల్ (పి.పి యూనిట్) పనిచేస్తున్న సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా స్టేట్ అబ్జర్వర్ మాట్లాడుతూ.. రేపు ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. వరంగల్ పట్టణంలోని ఎం.జీ.ఎం పీపీ యూనిట్లో లో పోలియో చుక్కలు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వేస్తామన్నారు. అలాగే పీపీ యూనిట్ పరిధిలో 11 చోట్ల పల్స్ పోలియో కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్టు సూపర్వైజర్ నర్మదా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్టేట్ అబ్జర్వర్ ప్రసాద్, అశోక్ వరంగల్ ఈ విన్ మేనేజర్ రవీందర్, ఎం.జి.ఎం పీపీ యూనిట్ నర్సింగ్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, ఏ.ఎన్.ఎం.లు రాజ సులోచన, కోమల, లక్ష్మీబాయి, రామ రాజేష్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు.





## బీఆర్ఎస్‌వి అసత్య ప్రచారాలు

**పాలకుర్తి, మన చౌరాస్తా :** జనగామ జిల్లా, పాలకుర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు నిన్న కాంగ్రెస్ పార్టీపై చేసిన అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. "10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఇచ్చిన హామీలు అమలు చేయలేని ఘనత కేసీఆర్‌కే దక్కుతుంది" అని విమర్శించారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి మంత్రిగా ఉన్నప్పటికీ ఎర్రబెల్లి దయాకర్ రావు ఏమీ చేయలేదని, ఆయన అసమర్థత ప్రజలముందే స్పష్టమైందని వ్యాఖ్యానించారు. "కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్క పేదవాడికి న్యాయం జరుగుతుంది. ఇచ్చిన హామీలను నెరవేర్చే ఘనత మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే చెందుతుంది" అని గిరగాని కుమారస్వామి గౌడ్ తెలిపారు. అలాగే, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

